క్లుప్తంగా

బత్తాయి తోట దగ్ధం

పెద్దఅడిశర్లపల్లి : ప్రమాదవశాత్తు బత్తాయి తోట దగ్ధమైన సంఘటన గుడిపల్లి మండలంలో గురువారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గుడిపల్లి మండలంలోని చిల్కమర్రి గ్రామానికి చెందిన మావిళ్ల పద్మకు చెందిన బత్తాయి తోటలో ప్రమాదవశాత్తు సుమారు 50 చెట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. మరో 30 చెట్లు పాక్షికంగా దగ్ధమయ్యాయి దీంతో బాధితుడు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

డీఎల్‌పీఓ విచారణ

డిండి : మండల కేంద్రానికి చెందిన బైరవ శంఖరయ్య, శ్రీరామదాసు మాణిక్యానికి సంబంధించి ఇంటి నిర్మాణ వివాదం సందర్భంగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం డీఎల్‌పీఓ ఎంబీ.రామమోహన్‌రావు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డీఎల్‌పీఓ తెలిపిన వివరాల ప్రకారం డిండి గ్రామ గ్రామపంచాయతీ పరిధిలో శ్రీరామదాసు మాణిక్యం తనకు సంబందించిన స్థలంలో అక్రమంగా ఇంటి నిర్మాణం చేశాడని బైరవ శంఖరయ్య 2022 సంవత్సరంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. దీంతో జిల్లా ఉన్నతాధికారులాదేశాల మేరకు ఘటనా స్థలాన్ని పరిశీలించామని, గ్రామపంచాయతీ రికార్డు ప్రకారం తయారు నివేదికను తగు చర్యలు నిమిత్తం కలెక్టర్‌కు అందజేస్తామని డీఎల్‌పీఓ తెలిపారు. ఆయన వెంట గ్రామకార్యదర్శి జంగయ్య తెలిపారు.

అసలైన కార్యకర్తలు ఎవరూ బీఆర్‌ఎస్‌ను వీడరు

కొండమల్లేపల్లి : అసలైన బీఆర్‌ఎస్ కార్యకర్తలు పార్టీని వీడరని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వలాభం కోసమే కొందరు నాయకులు పార్టీని విడుతున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో కొందరు కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌పై అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అన్ని స్థానాల్లో గెలుపొందడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో గుండెబోయిన లింగంయాదవ్, రమావత్ తులసిరాం, పెద్దిశెట్టి సత్యం, రమావత్ శ్రీనునాయక్, దాచేపల్లి నరేందర్ పాల్గొన్నారు.

మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలిగా రమాదేవి



మిర్యాలగూడ టౌన్ : మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిని నియమిస్తూ గురువారం ఆ మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావేళ్ల కాశమ్మ ఉత్తర్వులను జారీ చేశారు. అనంతరం నియమక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండేటి సరిత, జిల్లా అధ్యక్షురాలు రావేళ్ల కాశమ్మ, పట్టణ బీజేపీ అధ్యక్షుడు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తంరెడ్డి తదితరులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు డీఈఓ అభినందన

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రమావత్ సర్దార్, నందు 10జీపీఏ మార్కులు సాధించారు. గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయాలనికి పిలిపించుకొని విద్యార్థులను, వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌ను ఆయన శాలువాతో సన్మానించి అభినందించారు. ప్రభుత్వం పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, దానికి నిదర్శనం పదో తరగతి ఫలితాలేనని డీఈఓ భిక్షపతి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నోవ, ఆవుల మధు, భాను పాల్గొన్నారు.

వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం



శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న కిరణ్‌కుమార్

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక హిల్‌కాలనీలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని గురువారం నెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి కిరణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసని శిక్షణ శిబిరాలు క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఆటల్లో మెళకువలు నేర్చుకునేందుకు ఇవి ఉపయోగపడతాయన్నారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ సంపత్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నమ్మ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఆదాసు నాగమణివిక్రమ్, కౌన్సిలర్ మంగ్తా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా బావులు!

- రహదారుల వెంట కనిపించని రక్షణ గోడలు, హెచ్చరిక బోర్డులు
- ప్రమాదాల బారిన వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



చిరుమర్తి శివారులోని డొంకరోడ్డులో పడావుబడిన బావి



కన్నెకల్లు శివారులో రహదారి వెంట పడావు బడిన బావి

మాడుగులపల్లి : మండలంలోని చిరుమర్తి, కన్నెకల్లు గ్రామ శివార్లలో రహదారి వెంట వ్యవసాయ, పడావు బడిన బావులు ప్రమాదకరంగా మారాయి. ఈ దారులు ఇరుకుగా ఉండడం, ఇరువైపులా కంప చెట్లు కమ్ముకొని ఉండడంతో వాహనదారులు వీటిని గుర్తించేందుకు ఆస్కారం లేకుండా పోయింది. బావులకు రక్షణ గోడలు లేకపోవడం, కనీసం హెచ్చరిక బోర్డులు సైతం ఏర్పాటు చేయకపోవడంతో కొత్తగా ఈ దారుల గుండా ప్రయాణించే వారు ప్రమాదాల బారినపడే అవకాశం ఉంది. అధికారులు గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో రహదారులు, డొంకదారుల వెంట బావులను గుర్తించి రక్షణ గోడలను, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సి ఉన్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులు, డొంక రోడ్ల వెంట ప్రమాదకర బావుల వద్ద రక్షణ గోడలు నిర్మించాలని ఆయా గ్రామాల వాసులు, వాహనదారులు కోరుతున్నారు.

రక్షణ గోడలు నిర్మించాలి

చిరుమర్తి శివారులోని డొంకదారి వెంట పడావుబడిన, వ్యవసాయ బావులకు రక్షణ గోడలు లేకపోవడంతో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. ప్రమాదాలు జరగక ముందే అధికారులు నివారణ చర్యలు తీసుకుంటే బాగుంటుంది. వ్యవసాయ బావులకు రైతులతో మాట్లాడి రక్షణ గోడలు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలి.

– ఊరుకొండ శ్రీను, చిరుమర్తి వాసి

నోటీసులు జారీ చేస్తాం

రహదారి వెంట ప్రమాదకరంగా ఉన్న బావులను పూడ్చేందుకు చర్యలు తీసుకుంటాం. వ్యవసాయ బావులకు సంబంధిత రైతులు రక్షణ గోడలు నిర్మించుకునేలా త్వరలో నోటీసులు జారీ చేస్తాం. ప్రమాదాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటాం. వాహనదారులు అప్రమత్తంగా వ్యవహరించాలి.

– స్వామి, ఎంపీడీఓ, మాడుగులపల్లి

ప్రతిరోజూ పోషక ఆహారం తీసుకోవాలి



కూరగాయల నారు పెంపకంపై అవగాహన కల్పిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ అధికారి

త్రిపురారం : ప్రతి రోజు తినే ఆహారంలో అధిక పోషక విలువలు ఉండే విధంగా చూసుకుంటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఎన్‌ఎస్‌ఎస్ అధికారి డాక్టర్ సుమాళిని అన్నారు. గురువారం నాలుగో రోజు మండలంలోని సత్యనారాయణపురంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోజు వారి ఆహారంలో పీచు, పిండి పదార్థాలు, మాంసంకృత్తులు అధికంగా ఉండే తాజా పండ్లు, పాలు, గుడ్లు, పెరుగు, ఆకుకూరలు, పలు రకాల దుంపల్ల కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. పెరటి తోటల్లో సాగు చేసుకోవడానికి బెండ, బీర, సొర, కాకర, దోస, వంగ, గోకర తోటల పెంపకంలో నారు పెంపకం, చీడపీడల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మీన, డాక్టర్ రంజిత, డాక్టర్ ప్రశాంత్, విదార్థులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలంటూ వృద్ధురాలి నిరసన



నిరసన తెలుపుతున్న కమలమ్మ కుటుంబీకులు

మాడుగులపల్లి : మండలంలోని కుక్కడం గ్రామానికి చెందిన తండు కమలమ్మ అనే వృద్ధురాలు అదే గ్రామానికి చెందిన ఒకరు తమ భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్నారని ఆరోపిస్తూ గురువారం రోడ్డు వెంట టెంటు వేసి కుటుంబ సభ్యులతో కలిసి నిరసన తెలిపారు. రెవెన్యూ అధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు. పోలీసులు తమను ఇబ్బందికి గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఈ వివాదంపై న్యాయస్థానం తీర్పు ఇచ్చినందున కోర్టు ఉత్తర్వుల మేరకు నడుచుకుంటున్నట్లు ఎస్‌ఐ శోభన్‌బాబు తెలిపారు. రెవెన్యూ అధికారులను వివరణ కోరేందుకు యత్నించగా తహసీల్దార్ ఫోన్‌లో అందుబాటులోకి రాలేదు.

న్యాయవాదుల సమస్యలు మోదీ దృష్టికి తీసుకెళ్తా



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డి

నల్లగొండ టూటౌన్ : న్యాయవాదుల సమస్యలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని నల్లగొండ నియోజకవర్గ బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యాయవాదులందరూ బీజేపీకి ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరి, లింగయ్యగౌడ్, నూకల నరసింహారెడ్డి, మాలె వెంకట్‌రెడ్డి, పీవీ. శ్యాంసుందర్‌రావు, గాలి శ్రీనివాస్, గుండాల నరేష్, చుక్కల నాగరాజు, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే క్వార్టర్ సీల్ తొలగించాలి

- అధికారులకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు

నాగార్జునసాగర్ : సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కు సంబంధించి ఎన్నెస్పీ క్వార్టర్‌కు అధికారులు వేసి సీల్‌ను 48గంటల్లో తొలగించాలని గురువారం హైకోర్టు అధికారులను ఆదేశించింది. సాగర్ హిల్‌కాలనీలోని ఈఈ 19 క్వార్టర్‌ను మాజీ ఎమ్మెల్యే భగత్ క్యాంప్ ఆఫీస్‌గా అలాట్ చేయించుకున్నాడు. గతేడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థిగా భగత్ ఓటమి చెందినప్పటికీ క్యాంప్ ఆఫీస్ ఖాళీ చేయలేదు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు నెలల క్రితం ఎన్‌ఎస్పీ అధికారులు ఆ క్యాంప్ ఆఫీస్ నుంచి సామగ్రిని మున్సిపల్ వాహనాల్లో సర్కిల్ కార్యాలయానికి తరలించారు. దీంతో పాటు మిర్యాలగూడ ఆర్డీఓ సమక్షంలో ఎన్‌ఎస్పీ అధికారులు ఆ క్వార్టర్‌కు సీల్ వేశారు. దీంతో భగత్ హైకోర్టును ఆశ్రయించగా క్వార్టర్‌కు వేసిన సీల్‌ను 48 గంటల్లోపు తొలగించాలని, తదుపరి విచారణ వరకు ఆ క్వార్టర్‌ను సీజ్ చేయవద్దని ఎన్‌ఎస్పీ అధికారులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు



మిర్యాలగూడ : మాట్లాడుతున్న డీఆర్‌ఓ రాజ్యలక్ష్మి



దేవరకొండ : మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీరాములు

మిర్యాలగూడ : పార్లమెంట్ ఎన్నికల విధుల్లో అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని డీఆర్‌ఓ రాజ్యలక్ష్మి, డీఆర్‌డీఓ టి.నాగిరెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్‌రావులు అన్నారు. గురువారం స్థానిక కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీఓ, ఏపీఓలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని అవగాహన కల్పించారు. అదేవిధంగా ఈనెల 3 నుంచి నిర్వహించనున్న ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్, తహసీల్దార్లు హరిబాబు, శ్రీనివాస్‌శర్మ, ఆర్‌ఐలు, సిబ్బంది ఉన్నారు.

ఎన్నికల విధులపై అవగాహన ఉండాలి

దేవరకొండ : ఎన్నికల విధులపై ప్రిసైడింగ్, అసిస్టెంట్‌ప్రిసైడింగ్ అధికారులు అవగాహన కలిగి ఉండాలని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు అన్నారు. గురువారం దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ విధానంపై నిర్వహించిన రెండో విడత శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రిసైడింగ్ అధికారులు హ్యాండ్ బుక్‌లోని ప్రతి అంశాన్ని తెలుసుకోవాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ తహసీల్దార్ సంతోష్‌కిరణ్, ట్రైనర్లు రేణికుంట్ల రాజశేఖర్, వాసికర్ల రమేష్, కట్టెబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



దామరచర్లలో ప్రచారం చేస్తున్న బీఎస్పీ ఎంపీ అభ్యర్థి అంజయ్య

మిర్యాలగూడ, అడవిదేవులపల్లి : పార్లమెంట్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీఎస్పీ ఎంపీ అభ్యర్థి విరిగినేని అంజయ్య అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో, అడవిదేవులపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. బీఆర్‌ఎస్ ఇచ్చిన హామీలను 10 ఏళ్లల్లో ఏ ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో అమలు చేయాలేదని, కాంగ్రెస్ మాయమాటలతో అధికారంలోకి వచ్చి చేసింది శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దినేష్, గాలిబ్, బైరం సైదులు, మందా నాగేంద్రబాబు, కల్యాణ్, రమేష్, నాగబాబు, అనిల్, అడవిదేవులిపల్లి రోడ్‌షోలో మండల ఉపాధ్యక్షులు మంద నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్‌ఎస్‌తో ప్రజలకు ఒరిగిందేమీ లేదు



దేవరకొండ : కరపత్రం ఆవిష్కరిస్తున్న కిరణ్, తదితరులు

కొండమల్లేపల్లి : బీజేపీ బీఆర్ఎస్ పార్టీలతో ప్రజలకు ఒరిగిందేమీ లేదని తెలంగాణ జనసమితి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు కర్ణకంటి కిరణ్ అన్నారు. ఈ మేరకు గురువారం 'ఇండియా కూటమిని బలపరుద్దాం – కాంగ్రెస్‌ను గెలిపిద్దాం' అనే కరపత్రాన్ని స్థానికంగా ఆ విష్కరించి మాట్లాడారు. ఉద్యోగాల కల్పనలో కేంద్రంలో బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జంగిటి సత్యనారాయణ, సిద్ధు, వెంకటయ్య, హేమునాయక్ పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఓడించాలి

దేవరకొండ : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఓడించాలని తెలంగాణ జనసమితి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు కర్నెకంటి కిరణ్ అన్నారు. గురువారం దేవరకొండలో ఇండియా కూటమిని బలపరుద్దాం-కాంగ్రెస్‌ను గెలిపిద్దాం అనే నినాదంతో రూపొందించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజా ఆస్తులను, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ ఉపాధి కల్పనకు చర్యలు తీసుకుంటామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సిద్ధు, వెంకటయ్య, హేమునాయక్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాయమాటలతో అధికారంలోకి కాంగ్రెస్

- మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు



అడవిదేవులపల్లి : ఓటు అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

అడవిదేవులపల్లి : అమలు కాని హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేయడమే కాకుండా మాయమాటలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొంత మంది బీఆర్‌ఎస్ నాయకులు తమ స్వార్థం కోసం పార్టీలు మారుతున్నారని, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని, మీకు తాను అండగా ఉంటానన్నారు. ఈ నెల 13న జరగనున్న నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారాన్ని భాస్కర్‌రావు నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, మండల పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనునాయక్, మండల కో ఆప్షన్ సభ్యులు బాబ్జాని, ఎంపీటీసీ పేర్ల లింగయ్య, మాజీ సర్పంచ్ కొత్త మర్రెడ్డి, మోగావత్ చందునాయక్, కుర్ర భీమానాయక్,. పకీరానాయక్, రామ్‌కోటి, సింగన్న, కొండల్, లాల్‌సింగ్, రమేష్, వెంకటాచారీతో పాటు అన్నీ గ్రామాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం

మిర్యాలగూడ : పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు ఖాయమని మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు అన్నారు. గురువారం పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ బస్సు యాత్రకు వస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేక బీజేపీ నాయకులు కుట్రలు పన్ని ఎన్నికల కమిషన్ ద్వారా రెండు రోజులపాటు ప్రచారానికి కేసీఆర్ హాజరు కాకుండా చేశారన్నారు. టెయిల్‌పాండ్ నుంచి నీటిని ఆంధ్రాకు తరలించుకుపోతున్నా జిల్లా మంత్రులు స్పందించకపోవడం దారుణమన్నారు. సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, నాయకులు హాతీరాం, కరీం, వీరకోటిరెడ్డి, రవినాయక్, మట్టపల్లి సైదులుయాదవ్, బాలాజీనాయక్, చిట్టిబాబునాయక్, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ దామరచర్ల మండల పార్టీ అధ్యక్షుడు దుర్గంపూడి నారాయణరెడ్డి అన్నారు. గురువారం దామరచర్ల మండలం కొత్తపేటతండా, గోన్యాతండా, కేజేఆర్‌కాలనీలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీరకోటిరెడ్డి, హాతీరాంనాయక్, ప్రకాశ్‌నాయక్, వీరానాయక్, సచిన్‌నాయక్, రాంసింగ్‌నాయక్, దస్రు, లాచ్చు, నాగునాయక్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు చేయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మిర్యాలగూడ : రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌ను ఎదుర్కొలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్‌ఎస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తుందని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.షోయబ్ అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ హాస్టళ్ల మూసివేతపై సోషల్ మీడియాలో ఫేక్ సర్క్యులర్‌ను బీఆర్‌ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ క్రిశాంక్ చేశాడంటూ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. వెంటనే క్రిశాంక్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, దినేష్, శ్రీనివాస్‌యాదవ్, రవీదర్‌నాయక్, ప్రకాశ్, రవినాయక్, ఈశ్వరచారి, నాగునాయక్, షేక్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది విజయేందర్‌కు నివాళి

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడకు చెందిన న్యాయవాది విజయేందర్ గురువారం మృతి చెందారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజేయందర్ సంతాప సభను ఏర్పాటు చేశారు. న్యాయవాది విజయేందర్ సేవలను బార్ అసోసియేషన్ కార్యదర్శి సకినాల వేలాద్రి, ఉపాధ్యక్షులు పి. ప్రసాద్‌లు కొనియాడారు. సంతాపం సూచికంగా న్యాయవాదులు విధులను బహిష్కరించారు. మిర్యాలగూడ, నిడమనూరు బార్ అసోసియేషన్ సభ్యులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సినియర్ సివిల్ జడ్జీ సుజయ్‌తో పాటు బార్ అసోసియేషన్ సభ్యులు, సినియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనలో దేశం సుభిక్షం

- బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి



వేములపల్లి : రోడ్‌షోలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

వేములపల్లి : ప్రధాని మోదీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందని నల్లగొండ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపిస్తే దేశం అధోగతి పాలవుతుందన్నారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి, కుంభకోణాలేనన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రధానమంత్రి మోదీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, కొండేటి సరిత, మండల పార్టీ అధ్యక్షుడు చిర్ర సాంబమూర్తి, నాయకులు చల్లా సీతారాంరెడ్డి, జవ్వాజి సత్యనారాయణ, పందిరి భాగ్యమ్మ, ఎడ్ల రమేష్ ధూపాటి మట్టయ్య, రామోజు రవి, పెదమాం వెంకన్న పాల్గొన్నారు.

కేంద్రంలో అధికారం బీజేపీదే

త్రిపురారం : దేశాభివృద్ధికి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో తిరిగి అధికారంలో రావడం ఖాయమని, మోదీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని నల్లగొండ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా సైదిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పానుగోటి హరీష్, మెరుగు మహేష్, కిలారి సైదులు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని బూత్ నంబరు 149, 151 పరిధిలో గురువారం బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ కౌన్సిల్ సభ్యులు సత్యప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 13న నిర్వహించనున్న నల్లగొండ పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి ఒక్క అవకాశాన్ని ఇవ్వాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సహకారంతో శానంపూడి సైదిరెడ్డి గెలిచిన తరువాత నల్లగొండ పార్లమెంట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలన్నారు. ఆ పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కేంద్రం అమలు చేసే పథకాలపై వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు విజయ్, మాలోతు కిషన్, నరేష్, పాల్గొన్నారు.

యువత చూపు బీజేపీవైపే

మిర్యాలగూడ టౌన్ : పట్టణ , గ్రామీణ ప్రాంతాల్లోని యువత చూపు బీజేపీ వైపే ఉందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని రెడ్డికాలనీ, ముత్తిరెడ్డికుంట, హనుమాన్‌పేటలతో పాటు పలు ప్రాంతాల్లో నల్లగొండ లోక్‌సభ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి ఓటు వేయాలని కోరుతూ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా నరేంద్రమోదీ ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అజయ్, వెంకటేష్, నాగరాజు, రమేష్, బాలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం



మిర్యాలగూడ : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ : పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని గురువారం పట్టణంలోని బాపూజీనగర్‌లో మాజీ కౌన్సిలర్ పాతూరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి లక్షకు పైగా ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

కొండమల్లేపల్లి : కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని చింతకుంట్ల, డిఎం.కుంట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ దేవరకొండ అసెంబ్లీ సెక్రటరీ యేకుల అంబేద్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత ప్రవేశపెట్టిన గ్యారంటీలు యువ న్యాయం, మహిళా న్యాయం, రైతు న్యాయం, శ్రామిక్ న్యాయం, సమానత్వ న్యాయంపై ఓటర్లకు అవగాహన కల్పించారు. భవిష్యత్ తరాలకు స్వేచ్ఛ వాతావరణాన్ని అందించేందుకు కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మెంబర్ వేణుధర్‌రెడ్డి, కంభంపాటి వెంకటమ్మ, శవ్వమాదార్, కొపోల్లు శివ, యేకుల ఆనంద్, వజ్రమ్మ, రాజు, సునీల్, సుందరయ్య, ముత్యాలు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి



విద్యార్థులను సన్మానిస్తున్న బీసీ సంఘం నాయకులు

దేవరకొండ : విద్యార్థులు విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని తద్వార ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, తిమ్మాపురం పీఏసీఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదో తరగతి ఫలితాల్లో 10జీపీఏ సాధించిన విద్యార్థులను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్య సాధనకు నిరంతరం కష్టపడి చదవాలన్నారు. దేవరకొండ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ కొండ్ర మల్లీశ్వరీ, ఎన్‌వీటీ, బొల్లేటి భాస్కరాచారి, రాచమల్ల నాగయ్య, కృష్ణమాచారి, పంగునూరి లింగయ్య, చంద్రమౌళి, యేకుల సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.